ప్రజాశక్తి

Vol. 2, no. 56

(Mar. 1, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 56

(Mar. 1, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 1-3-47 శనివారం [సంచిక 56

సి... కార్మి... ...ష్టు

... ఫిబ్రవరి 26

ప్రముఖ కార్మిక నాయకుడు ఎ. ఆర్. వి. చారిగారిని నైజాం ప్రభుత్వం నిన్న అరెస్టు చేసింది. అరెస్టు చేయునప్పటికి చాల జబ్బుగా నున్నారు.

అరెస్టుచేసిన స్త్రీలపై హింసాకాండ

కొత్తగూడెంలో నైజాం పోలీసుల దురంతం

సూర్యాపేట, ఫిబ్రవరి ...

ఫిబ్రవరి 20 వ తేదీన కొత్తగూడెం గ్రామంలో 60 మంది రిజర్వు పోలీసులు వచ్చి ... దాయం రాజారెడ్డిగారిని, ... స్వరాజ్యం, ప్రియంవద గార్లను అరెస్టు చేశారు. త్రోవలో పోలీసులు ... మూత్ర విసర్జనకై చెల్లవాటుకు వెళ్ళిన ... గార్లను "పారిపోతున్నారు" అని ... కొట్టారు. రాజారెడ్డిగారిని సూర్యాపేట ... మహిళలను తుంగతుర్తి స్టేషన్‌లోనూ వుంచారు. ... ఇదివరలో మూడుసార్లు మిలిటరీ దాడి జరిగింది.

తనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకాశంగారు త్రోసివేశారు

130 మంది వేరే సమావేశమై అవిశ్వాస తీర్మానం ఆమోదించారు

రామస్వామి రెడ్డియార్ ను నాయకునిగా ఎన్నుకున్నారు

మదరాసు, ఫిబ్రవరి 28

కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ ఈరోజు సమావేశమయింది. ప్రకాశంగారు అధ్యక్షత వహించారు. ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టారు.

ఒక సభ్యుడు లేచి, నాయకునిపై విశ్వాసరాహిత్య తీర్మానం తెచ్చేందుకు పార్టీ నిబంధనలు అనుమతిస్తాయా అని ప్రశ్నించాడు. చాల మంది సభ్యులు బెంచీలపై నుంచి మాట్లాడారు.

అందుకు అధ్యక్షతవహించిన ప్రకాశంగారు విశ్వాసరాహిత్య తీర్మానం తేవడానికి నిబంధనలలో అవకాశం లేదని, తీర్మానాన్ని త్రోసివేశారు.

తర్వాత సమావేశాన్ని కూడ ముగించివేసినట్లు ప్రకటించారు. ప్రకాశంగారు, గిరి, కోటిరెడ్డి భాష్యంగార్లతోపాటు చాలమంది సభనుండి వెళ్ళిపోయారు.

సమావేశం ఎక్కడోపేరి పోలీసుల రక్షణతో సాగింది.

ప్రకాశంగారి ప్రకటన

తను చర్యను సమర్థించుకుంటూ ప్రధాని ప్రకాశంగారు నాయకుని ఎన్నికలు ఏడాదికి ఒకమారు జరగాలని మాత్రమే నియమావళిలో వుంది. నాయకునిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్యాస్ చేయడానికి నియమావళిలో అవకాశాలు లేవనీ చెప్పారు. నియమావళిని మార్చేదాకా ఏమున్నా నడిచి వుండే తప్ప నిబంధనలకు విరుద్ధ ప్రవర్తించడానికి ఎవరికీ హక్కులేదన్నారు.

ఈ ఆక్షేపణను తెలిపినవారు తుదగా పురుషోత్తం ఎమ్. ఎల్. సి. గారు, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి తెన్నేటి విశ్వనాథం. మరి యిద్దరూ దానిని బలపరిచారు.

నాయకుని ఎన్నుకొన్న సభ్యులకు ఆయనను తొలగించేహక్కు వుందని వైద్యనాథయ్యర్ నిబంధనలు చూపించారు.

మొత్తం మీటింగు అంతా గంటన్నరకంటె ఎక్కువసేపు జరగలేదు.

ప్రకాశంగారు మీటింగును రద్దుచేయగానే అదేస్థలంలో మరొక మీటింగు జరిగింది. పార్టీ ఉపనాయకుడైన ఓమండూర్ రామస్వామిరెడ్డియార్ గారు అధ్యక్షత వహించారు. 130 మంది సభ్యులు హాజరయ్యారు. ప్రకాశంగారి నాయకత్వంలో అవిశ్వాసం ప్రకటించుతూ ఏకగ్రీవంగా 130 మంది తీర్మానించారు. పార్టీనాయకునిగా ఓమండూరి రామస్వామి రెడ్డియార్ గారిని ఎన్నుకొన్నారు.

రెండు మీటింగులకూ శంకరరావ్ దేవ్ హాజరయ్యాడు. కాని పుత్త ప్రేక్షకునిగానే ఉండిపోయాడు.

తొలి వార్తలు

నలుగురు మంత్రుల రాజీనామా

ప్రధానితో భావభేదం

మదరాసు, ఫిబ్రవరి 27

ఈ రాత్రి ప్రకాశంగారికి నలుగురు మంత్రులు రాజీనామాలను అందజేసినట్లు ఖాయిగా తెలుస్తున్నది. ఆ మంత్రులు (1) భక్తవత్సలం, (2) టి. యస్. అవినాశిలింగం చెట్టియార్, (3) దేవయ్యర్, (4) పి. యస్. కుమారస్వామి రాజా.

ఈ నలుగురు మంత్రులు కలిసి ప్రధానికి ఒక జాబు వ్రాశారు. అవిశ్వాస తీర్మాన విషయంలో ప్రధాని దృక్పథం సరిగాలేదని వారు తెలిపారు. "శమికవారు కాంగ్రెసు కమిటీకి వ్యతిరేకంగా సాక్ష్యమిప్పించేందుకు మెసర్స్ పాలిఅంటోకో డైరెక్టరును పిలిపించడం" తమకు నచ్చలేదని వ్రాశారు. అందువల్ల తమ పదవులకు రాజీనామా ఇస్తున్నామని వీరు స్పష్టపరచారు.


మంత్రి కూర్మయ్యకుకూడ ప్రధానితో భేదాభిప్రాయములు

మదరాసు, ఫిబ్రవరి 28

మంత్రి కూర్మయ్యగారు తన మంత్రి పదవికి రాజీనామా పంపారు. అవిశ్వాస తీర్మానంపై ప్రకాశంగారి ధోరణితో తనకు అభిప్రాయభేదం వున్నట్లు తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ తీర్మానం

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం సెర్ర తీర్మానం చేసింది. ప్రధానిపై అవిశ్వాస తీర్మానంపై వోటు తీసుకోవద్దని ఆంధ్ర శాసన సభ్యులకు విజ్ఞప్తిచేసింది. సాధారణ సమావేశం కూడ ఈరోజు జరిగినది.



అంతలో శంకరరావుదేవుగారిలా అన్నారు:

"నేడు, రేపు ఏమిజరిగినా సరే మన ప్రధాన కర్తవ్యం కాంగ్రెసుపై భక్తివిశ్వాసాలు కలిగివుండడమే."

ప్రకాశంపై విశ్వాసం ప్రకటిస్తూ ఒక తీర్మానం చిత్తుకువచ్చింది. రాత్రికి సభ ... జరిగింది.

అవిశ్వాసతీర్మానం – వర్గాలు

ప్రకాశంగారు, పార్టీలో ... నియమించిన కమిటీ ఈరోజు సమావేశమైంది. రంగాగారు, ప్రకాశం తప్పవిఫలంగా లేదు. తర్వాత కమిటీ కార్యదర్శి తెన్నేటి విశ్వనాథంగారు ... కేంద్ర కాంగ్రెస్ ... మంగళూరు కాంగ్రెస్ కార్యదర్శి ... సాదార్ ... ప్రకటించారు.

ఈ కమిటీ సాధారణ ... అవలంబించి, తుదిగా పురుషోత్తం, గోపాలన్ గారలతో సాక్ష్యం పుచ్చుకున్నారు.

మంత్రివర్గం సంక్షోభం

[మా విలేఖరి]

మదరాసు, ఫిబ్రవరి 27

మంత్రివర్గం సంక్షోభం నానాటికి అధ్వాన్నంగా తయారవుతున్నది. పట్టణంలో ఎక్కడ చూచినా ఇరు పక్షాలవారి వాదోపవాదాలు, దౌర్జన్య ప్రచారాలు మేర మీరుతున్నాయి.

ఆంధ్ర దేశంనుంచి చాలమందివచ్చి నగరంలో సందడిపోయారు. ఎక్కడచూచినా చాల రభసగా వుంది. 26 సాయంత్రం గోఖ్లేహాలులో జరిగిన సభలో సభ్యత్వ మర్యాదలన్నీ పోయినవి. పోలీసులు కలుగజేసుకోవలసి వచ్చింది అఖరుకు.

అధికార వ్యామోహం పెచ్చుపెరిగి ఇంత అసహ్యంగా పరిణమిస్తున్న దేమని ప్రజలందరూ నివ్వెరపాటు చెందుతున్నారు. కొత్త మంత్రివర్గం వచ్చినా ఇంతేనని, ప్రజలనే మరచిపోయి శాసన సభ్యులు కత్తులు పెట్టుకుని కొట్లాడుకున్నారని, కాంగ్రెస్ ప్రతిష్ఠ ఇందువల్ల కళంకిత మవుతుందని చాలమంది అనుకుంటున్నారు.

శంకరరావుదేవ్ కార్యక్రమం

శంకరరావు దేవుగారు వచ్చినప్పటినుండి చాలమందిని తెలుసుకొని చర్చలు జరిపారు. రాజీపడే అవకాశాలేవీ లేవని, ప్రకాశంగారి ప్రధానిత్వం పోవడం ఖాయమని, అందుకు కాంగ్రెసు నాయకులుకూడ అనుమతించారని పదంతులు వ్యాపించాయి.

బ్రిటిష్ ప్రణాళికను అమలు జరపాలనే ఈ పన్నాగం

విభజించయినాసరే సైనిక పెత్తనం చలాయించాలనే బ్రిటన్ ఎత్తు

ఆట్లీ ప్రకటనపై డాక్టర్ అధికారి

లండన్, ఫిబ్రవరి 27

ఇక్కడ జరుగుతున్న బ్రిటిష్ సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభకు భారత ప్రతినిధివర్గ నాయకునిగా వచ్చిన డాక్టర్ అధికారి బ్రిటిష్ ... విలేఖరికి ఇలా తెలిపారు:

"భారతదేశ ... అంతరంగాగ్గా ... క్రిందక్షిణాకి ... బ్రిటిష్ ప్రభుత్వం కోరుతున్నది.

"భారతదేశ ... ఆట్లీ చేసిన ప్రకటన ... స్వాతంత్ర్యానికి ... శాశ్వతంగా హిందూ ముస్లిం ... స్థిరపరచి, సంస్థానాధీశులను ... వుంచే ప్రాతిపదికపై తయారు చేసిన బ్రిటిష్ ప్రణాళికను అమలు జరపాలనే లేబర్ ప్రభుత్వం చూస్తున్నది. అందుకు తగిన కాలవ్యవధికోసమే ఈ ప్రకటన చేశారు.

"1948 జూన్ నాటికి బ్రిటిష్ సేనలు భారతదేశంనుండి ఉపసంహరిస్తారా అని కామన్సులో అడిగిన ప్రశ్నకు అట్లీ స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయారు. ఈ కుతంత్రానికంతా కీలకం ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నది

దేశాన్ని విభజిస్తామన్న బెదరింపు

"తాము చేసిన ప్రకటనవల్ల తాత్కాలికంగా కాంగ్రెస్ తృప్తిపడవచ్చునని, లీగు కూడ బెదిరిపోయి రాజ్యాంగసభలో పాల్గొంటుందని బ్రిటన్ పేరిపిస్తున్నది. అలా వారు పాల్గొంటే తామనుకున్నరీతిగా బ్రిటిష్ ప్రణాళిక ప్రకారం రాజ్యాంగ శాసనం తయారవుతుందని బ్రిటన్ ఆశిస్తున్నది.

"ఇలా జరక్కపోతే, లీగు రాజ్యాంగ సభలో పాల్గొనకుండినే నిర్ణయించుకుంటే అప్పుడు బ్రిటన్ ఆలోచిస్తుంది. అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలా లేక రాష్ట్రాలకు అప్పగించాలా అని నిర్ణయిస్తుంది. అంటే దేశాన్ని చీల్చివేస్తాం సుమా అని బ్రిటన్ బెదిరిస్తున్నది.

బ్రిటిష్ ప్రణాళిక అమలుజరిపేందుకే ఈ ఎత్తులన్నీ

"దీని సారాంశం ఇలా చెప్పవచ్చును. కాంగ్రెసులోను, ముస్లింలీగులోను ఒకరిమీద ఒకరు దెబ్బ తియ్యాలన్న ఆశలను రేకెత్తించాలి. అలా అయితే కాంగ్రెసు లీగు విభేదాలు మరింత తీవ్రతరమవుతాయి. అప్పుడు బ్రిటిష్ ప్రణాళికను రుద్దడానికి ... వుంటుందని బ్రిటన్ భావిస్తున్నది. ... ప్రకటన చేయడంలో ఎవరు మన్నించ ...

బ్రిటన్ బాగుపడాలంటే ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలి

కమ్యూనిస్టు మహాసభలో డాక్టరు అధికారి

లండన్, ఫిబ్రవరి ...

బ్రిటిష్ సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు డాక్టరుణి. అధికారి ఉపన్యసించారు.

"బ్రిటిష్ జాతి బ్రతికి ఉంటవమా, లేక కదిలిపోయి పోవడమా అనే సమస్యను బ్రిటిష్ ప్రజలీనాడు ఎదుర్కోవలసి ఉంది" అని అధికారి హెచ్చరించారు.

"ఇండియాలోనూ, ఇతర వలస దేశాలలోనూ బ్రిటన్ సామ్రాజ్యవాద విధానాన్ని అనుసరిస్తున్నంతకాలం బ్రిటన్ తన అంతరంగిక సమస్యలను పరిష్కరించుకోజాలదు. భారతదేశానికీ, ఇతర వలసదేశాలకూ సంపూర్ణస్వాతంత్ర్యం యిచ్చిననాడే బ్రిటన్ తన సమస్యలను అయ్యవసరంగా పరిష్కరించుకొని, ఉజ్వల భవిష్యత్తును సాధించగలదు" అని అధికారి అన్నారు.

వలసదేశ ఉద్ధరణ అంతరార్థం

కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యుడైన ఫిల్ పిరాటిన్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"లేబర్ ప్రభుత్వం వలసదేశాల అభివృద్ధికంటూ 8 కోట్ల సొమ్మూ, ... అభివృద్ధికంటూ 8 కోట్ల 40 లక్షల సొమ్మూ ప్రత్యేకించింది. కాని దీనివల్ల లాభం పొందేది ఆ దేశాల ప్రజలుకాదు. బ్రిటిష్ పెట్టుబడిదారుల లాభాల పెంపకానికే ఈ సొమ్ము ఉపయోగపడుతుంది. వలసదేశాల పరివృద్ధి చేస్తున్నట్లు నటిస్తూ, వాటిని మరింత పీల్చి పిప్పిచేయడమే ఈ కార్యక్రమంయొక్క అంతరార్థం."

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాశక్తి

1947 మార్చి 1 : శనివారం

ధాన్య సేకరణ - ప్రభుత్వ బెదరింపు

ధాన్యం ధరలను పెంచాలని గావించబడు [illegible] న్న ఆందోళనకు జవాబుగా ఇటీవల ప్రభు త్వం ఒక ప్రకటన గావించింది. ఆ ప్రకట నలో ధాన్యంకు నిర్ణయించిన కంట్రోలు ధరలు ఈ సంవత్సరానికి హెచ్చింపబడవని ఇప్పటి ధరలు హెచ్చుతాయనే దురభి ప్రాయంతో ధాన్యాన్ని అమ్మకుండా నిలవ యుంచవద్దని రైతులను హెచ్చరించింది. అంతే కుండా ప్రభుత్వ ప్రకటనను గూడ గమనించ కుండా ధాన్యాన్ని నిల్వచేసే రైతులనుండి బలవంతంగా ధాన్యాన్ని సేకరిస్తామని బెద రించింది.

ధాన్యానికి కంట్రోలు ధరలు నిర్ణయించ టంలో రైతులకు ఘోరఅన్యాయం జరిగిందనే విషయం ప్రభుత్వము, మిల్లు యజమానులు, వర్తకులు మినహా అందరూ అంగీకరించారు. [illegible] రైతులం [illegible] వెల్లడిస్తోంది. రైతుసంఘాలు, కమ్యూనిస్టుపార్టీయే కాకుండా కాంగ్రెసువాదులు, రైతుకాంగ్రెసు వారు నదితర పక్షాలవారు ఈ విషయంలో తమ అభిప్రాయాల్ని వెల్లడించారు. ఆంధ్రరాష్ట్ర [illegible] సంఘాధ్యక్షులయిన శ్రీయుత గొర్రె పాటి వెంకటసుబ్బయ్యగారు, ధాన్యం ధర బస్తా 1కి రు 15-0-0 ల వరకు పెంచండే [illegible] ధాన్యాన్ని [illegible] అమ్మవద్దని రైతు లను హెచ్చరిస్తు [illegible]. ఆంధ్రరాష్ట్ర [illegible] బస్తా 1కి రు 12-0-0 లు [illegible] నిర్ణయించా లని తీర్మానించింది. [illegible] కాంగ్రెసు అధ్యక్షులైన [illegible] కేంద్ర ప్రభుత్వం [illegible] పక్షులైన శ్రీ రాజేంద్రప్రసాద్ గారికి [illegible] యిచ్చారు.

ఈ విధంగా ఆందోళన [illegible] ఎవరో కాదు! ప్రధాని [illegible] ఇతర అన్నివిధాల [illegible]. ప్రకాశం మంత్రివర్గం [illegible] మాదేశాల్కేంటూ రైతాంగం కోర్కెలను మొండిగా తిరస్కరించుతున్నది. మిల్లుయజ మానుల, వర్తకుల కోర్కెలను నెలవేర్చు తున్నది.

ప్రభుత్వం [illegible] ధర [illegible] 1కి రు 8-7-0 [illegible] కట్టినా పుటివద్ద బస్తా 1కి (ముతక ధాన్యానికి) రు 11-4-0 ధరకు [illegible] కుడు రైతుకు ఇవ్వవచ్చును. ఈ విషయాన్ని రైతు సంఘం అనేక పర్యాయములు ప్రభుత్వ సివిల్ సప్లయి ఆఫీసర్లు ముందు రుజువు చేసింది.

ప్రభుత్వ [illegible] అయిన [illegible] బోర్డు గూడ ధాన్యం ధర బస్తా 1కి రు 11-8-0 మండి రు 12-0-0 ల వరకు (ధాన్యంధర కొద్దిగా పెంచి) పెంచడం న్యాయమని ధాన్యం ధరల నిర్ణయంపై తన అభిప్రాయ మును వెల్లడించింది. [illegible] దృష్టిలో పెట్టుకొని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం [illegible] దారులకు అందుబాటులో [illegible] బస్తా 1కి 11-0-0 కనీస ధర [illegible] ఎంతో కాలంనుండి ఆందోళన [illegible]

కాని ప్రకాశం మంత్రివర్గం ప్రజాందోళ నను గాని, అనుభవజ్ఞుల సిఫార్సులను గాని, చివరకు తమ [illegible] గాని పాటించకుండా మిల్లుయజమానుల, వర్త కుల మాటయిని ధాన్యం ధరల నిర్ణయంలో రైతాంగానికి ఘోర అన్యాయం చేసింది. ఇంత కన్నా దారుణమైన [illegible]. ప్రభు త్వం అన్యాయమును [illegible] రైతాంగం అంగీకరించకపోయి [illegible] ప్రభుత్వం [illegible] ప్రకాశం మంత్రివర్గం. [illegible] రైతాంగం [illegible] రైతాంగానికి గావించిన [illegible] వర్తకులకు, మిల్లు యజమానులకు [illegible] విరంకుశ ప్రభుత్వ

ద్యోగుల అనుగుణాలల్లో నడవడం తప్ప మరేమీగాదు.

కొనబోతే కొరివి :
అమ్మబోతే అడవి

[illegible] గ్రామాల్లో నాడుణపరిస్థితులు రైతాంగం [illegible]. 'కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి' అన్నట్లుగా వుంది రైతులస్థితి. వ్యవసాయానికి, జీవితా నికి అవసరమైన వస్తువులధరలు మండిపో తున్నాయి. ఎడ్లను పోషించడానికి ఉలవలు యెంతో అవసరం. బస్తా 1కి 60 లకైనా దొరకడంలేదు. పాడి పశువులు తవుడు లేనిదే యిచ్చే పాలెతుగూడ యెగ్గొడతాయి. కాని ఈనాడు తవుడు గ్రామాల్లోకళ్ళకుగూడ కనుపించడంలేదు కంట్రోలుధర రు 8-8-0 (బస్తా 1కి)లు ఉంటే దొంగమార్కెటులో రు 16-0-0 ల వరకు అమ్ముతున్నారు. అదీ గూడ సామాన్యులకు అందనిచ్చేది లేదు. ఈవిధంగా దుక్కిటెద్దు, పాడి పశువులు క్షీణించిపోయే ప్రమాదం ఏర్పడింది. వ్యవ సాయమునకు కావల్సిన బండిపట్టాలు, తదితర ఇనుపసామానులు కొరత నేమీ తగ్గలేదు. గుడ్డ వగైరా జీవితావసర వస్తు వుల సరఫరా మరీ క్లిష్టమయింది. గుడ్డ పంచదార, కిరసనాయిలు వగైరా కంట్రోలు వస్తువులే [illegible] యమకుంజే [illegible] మంచిమానెమీద [illegible] మాయ మయ్యాయి. [illegible] కంట్రోలుధర [illegible] రు 2-7-0 లు వుంటే దొంగ మార్కెటులో [illegible] వరకు అమ్ముతా [illegible] పడితేగాని లభించడంలేదు. ఆడేవిధంగా మంచిమానె అగ్గిపెట్టె కంట్రోలుధర 0-0-6 అయితే 0-1-0 పెట్టినాగూడ [illegible] లేదు. ఈవిధంగా రైతుల [illegible] వస్తువులధరలు మండిపోతూండడం [illegible] అవసరవస్తు వులే దొరక్కపోవడంతో భరించరాని పరి స్థితులు గ్రామాల్లో [illegible].

[illegible] పంటలు అమ్మే పరిస్థితులు రైతులు అమ్మేవస్తువులు అడివిగానున్నాయి. ఈ సంవ త్సరం అతివృష్టి అనావృష్టి, తుపానువల్ల పంటలు నాశనమైపోయాయి. కృష్ణా, గోదా వరి జిల్లా [illegible] పంట బాగా దెబ్బతిన్నది. [illegible] మూడు నాలుగు బస్తాలు పంట తగ్గినది. రెండవ పంట (అపర ధాన్యాలు) గూడ పురుగాచి పోయింది. పండిన పంట అమ్ముకుందామా అంటే సక్రమ ధర లేకపోవడమే గాకుండా అసలు కొనే నాథుడే లేకుండాపోవడం జరి గింది. ప్రభుత్వం ధాన్యానికి కంట్రోలు రేట్లు ప్రకటించక ముందు బస్తా 1కి పుటివద్ద రు 10-8-0 మండి రు 12-0-0 ల వరకు వర్తకులు కొంటున్నారు. కాని కంట్రోలు ధర బస్తా 1కి రు 10-0-0 లు నిర్ణయించిన తరువాత యింకా ధర దొరకక తాజేద్దామనే [illegible] వర్తకులు [illegible] ధాన్యసేకరణ అంటూ ప్రభుత్వ [illegible] సంఘాల ద్వారానే జరుగు తుందని ప్రభుత్వం ప్రకటనచేయడంతో ధాన్యంకొనే [illegible] లేకుండా పోయింది. దీనితో రైతులను [illegible] తుప్పవుర్పిళ్ళకు, [illegible] కట్టుకోడానికి, [illegible] అధిక ధరలతో [illegible] పెరిగిన [illegible] గృహావసరాల కొరకు చేతిలో దమ్మిడీ గవ్వలేక రైతులు గ్రామాల్లో కటకటలాడి పోతున్నారు.

ఇవి నేడు గ్రామాల్లోవున్న దుర్భర పరి స్థితులు. వీటిని దక్కించుకోడానికి ఏమాత్రం ప్రయత్నించకుండా నిర్బంధ ధాన్యసేకరణకు [illegible] అంటూ ప్రభుత్వం [illegible] ప్రకటించడం ఎంతో ప్రమాదకరం. నిర్బంధ ప్రయో గంతో ధాన్యసేకరణ జరిపినా జయప్రదం కాదు. రైతులు పండించే పంటకు న్యాయ మైన ధర యివ్వాలి. వ్యవసాయానికి జీవితానికి అవసరమైన వస్తువులను సరఫరా చెయ్యాలి. కొంగవ్యాపారుల చేతుల్లో ధాన్య సేకరణను పెట్టకుండా ప్రభుత్వమే నేరుగా దానికి బాధ్యత వహించాలి. న్యాయమైన ధరలు నిర్ణయించి ఆ ధరలకు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనాలి. ఈ బాధ్యత తీసుకోనంత కాలం [illegible] సంఘాలద్వారా ధాన్య సేకరణను తలపెట్టినా నిష్ప్రయోజనం. మన [illegible] జిల్లాలో [illegible] సంఘాలు గత సంవత్సరం గావించిన ధాన్య సేకరణే ఇందుకు [illegible]. సహకార సంఘాలలో [illegible] (మండీదారు జమీందార్లు) ప్రాబల్యం [illegible] 3 లక్షలకు బదులు 60 వేల బస్తాల ధాన్యం మాత్రమే సేకరించారు. తక్కువ ధాన్యం అంతా దొంగమార్కెటు లోకి పోయింది. ఆంధ్రలో కూడ మిల్లుఓనర్లు బ్లాక్‌మార్కెట్‌దార్లు ఈ సంఘాలను ఆక్ర మించారు. ధాన్యసేకరణకు [illegible] అంతేగతి పడుతుంది. పైగా నిర్బంధ ప్రయోగము మరింత విషమస్థితిగా పరిణ మిస్తుంది.

అందుచేత ప్రభుత్వం యిప్పటికైనా ధాన్యం ధరల నిర్ణయంలో ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల ప్రాణంతో చెలగాట మాడటం మానివేయాలి. మిల్లుయజమానుల సంపాలను [illegible] కాంగ్రెసు, కమ్యూనిస్టు అనే భేదాభిప్రాయం లేకుండా అన్ని పక్షాల [illegible] ఏకగ్రీవంగా కోరుతున్న ధాన్యం ధరల పెంపుదలను అంగీకరించాలి. బస్తా 1కి (ముతక ధాన్యానికి) కనీసం రు 11-0-0 ల వరకు అయినా ధర పెం చాలి. ఆ ధరకు ప్రభుత్వమే రైతులనుండి నేరుగా కొనడానికి పూనుకోవాలి. ఈ కనీస కర్తవ్యం నిర్వహించకుండా ధాన్యసేకరణ కొరకు నిర్బంధాన్ని ప్రయోగించడానికి పూనుకోవడం ప్రజలకు రైతాంగానికి ఎంతేని ప్రమాదకరమని గుర్తించాలి. ప్రభుత్వం పనిన ప్రమాదకర విధానంపై సమర్థం [illegible] రైతాంగం [illegible] ఆందోళన చేయవలసి నదిగా కోరుతున్నాము. ఈ విషయంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు [illegible] అభిప్రాయం లేకుండా ప్రభుత్వపు ప్రమాదకరమైన మార్పు నకు [illegible] కృషిచేయాలని కాంగ్రెసు. కిసాన్ కాంగ్రెసు సంఘాలకు మా విజ్ఞప్తి.

ప్రజాద్రోహులతో కాంగ్రెసువాదుల పొత్తు

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం సాగించడానికి రికార్డు సేకరణకై రాష్ట్రకాంగ్రెసు ప్రయత్నం

ఒంగోలు, ఫిబ్రవరి 25

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శాస్త్రిరి కోటేశ్వరరావుగారిలా వ్రాస్తు న్నారు.

గుంటూరుజిల్లా కాంగ్రెసువాదులు కమ్యూ నిస్టుల వ్యతిరేక ప్రచారానికి జిల్లాలో పేరు పడిన ప్రజా ద్రోహుల సాయం తీసుకుంటు న్నారు. కమ్యూనిస్టుల దౌర్జన్యాన్ని, అధా [illegible] ప్రోత్సహిస్తున్నారనే వాదనకు బలంగా రికార్డు సృష్టిస్తున్నారు. కమ్యూ నిస్టులు దౌర్జన్యాలు చేస్తున్నట్లు ప్రజా విరో ధుల నుండి పిటీషన్లు పుచ్చుకొని రికార్డు తయారు చేయడానికి రాష్ట్రకాంగ్రెసుకు పంపు తున్నారు.

ఉదాహరణకు అబ్బరాజు బ్రహ్మయ్యపై కమ్యూనిస్టులు జరిపిన అత్యాచారాలపై విచా రణజరిపి చర్యతీసుకోమంటూ జిల్లాకాంగ్రెసు సంఘానికి రాష్ట్ర సంఘం పంపిన సర్క్యులర్ క్రింద ప్రకటిస్తున్నాము.

ఈ అబ్బరాజు బ్రహ్మయ్య గుంటూరు జిల్లా కొణికి గ్రామంలో పేరు పడిన ప్రజా వ్యతిరేకి. గ్రామంలో తగాదాలు పెట్టి కోర్టుల కెక్కించి డబ్బు గుంజడం ఇతని పని [illegible] పట్ కోర్టులో [illegible] ప్రకటించారు. కారంచేడు పొట్టి [illegible] గారి వద్ద 4 వేలు అప్పుతీసుకొని యితడు ఆస్తు లను, భోగ్యాలను తనఖాపెట్టినసమయం, ఇన్స్పెక్షన్. గ్రామంలో చెరుకు మావ్యం అన్నగారైన కరణంతో లాలూచీపడి ఎవరికీ తెలియకుండా పాట పెట్టినట్లు [illegible] సంపాదించుకుంటున్నాడు. ఈ చెరువు పూడి [illegible] 3 మైళ్ళదూరం నుండి కాని [illegible] గ్రామస్థులు సంవత్సరంలో 6 మాసాలు మంచినీళ్ళు తెచ్చుకోవాలి [illegible] చెరువు [illegible] తప్పినట్లు [illegible]

గత పది సంవత్సరాల నుండి గ్రామస్థు లను యితడు కోర్టులవెంట త్రిప్పడం, వారు యితనిచేత పాడుచేయటంజరుగుతూనేఉంది

ఈ కొణికి గ్రామంలో గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలవరకు కమ్యూనిస్టుపార్టీ అనేదేలేదు. ఈస్థితిలో గ్రామస్థులకూ తనకు వున్న తగవులను కమ్యూనిస్టుపార్టీకి అంట గట్టి తాను కాంగ్రెసువాదిగా చెలామణి కావడానికి చూస్తున్నాడు. 1939 లో 'గాంధీకి జై' అని కేకలు వేస్తున్నారని పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. 1942 లో 'క్విట్ ఇండియా' అని గోడలమీద వ్రాశారని రిపోర్టు చేయించాడు. ఇట్టి ప్రజా ద్రోహిని కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి కాంగ్రెసు వాదులు ఉపయోగించుకోవడం గర్హించ దగినది.

రాష్ట్ర కాంగ్రెస్ సర్క్యులర్

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం
ఆంధ్రరత్నభవనం, [illegible]

Ro 446 — 23-1-47

కార్యదర్శి,
గుంటూరుజిల్లాసంఘం, గుంటూరు,

ఆర్యా!

ఇం [illegible] శ్రీ అబ్బరాజు బ్రహ్మయ్యగారు తమమొదల కమ్యూనిస్టులు జరిపిన అత్యా చారాల సుదహరిస్తూ తగినరక్షణకై వ్రాసిన దరఖాస్తును మీకు పంపిస్తున్నాము.

శ్రీ బ్రహ్మయ్యగారు వివరంగా కమ్యూ నిస్టులపేర్లు వ్రాస్తూ, వారుచేస్తున్న అక్రమ ఘోరచర్యల్ని వ్రాస్తున్నారు. వీరు కమ్యూ నిస్టులపైన మోపుతున్న ఆరోపణలు తీవ్ర మైనవి, పరిపాటిగా చులకనచేయ కూడనివిన్ని.

కనుక వీరి ఆరోపణలు ఎంత వరకు నిజమో వీరిపంటలకు కలిగిననష్టమెంతో విచా రణజరిపించి, అవసరమైనచర్య తీసుకోవాలి. విచారణ శీఘ్రముగా పూర్తిచేసి, రిపోర్టుతో సహా మీరు తీసికోదలచిన అవసర చర్యలు సమగ్రంగా వ్రాస్తూ శ్రీబ్రహ్మయ్యగారి దర ఖాస్తు మాకుపంపగోర్తాము. జైహింద్

[సం] సన్నపనేని వెంకటసుబ్బయ్య
ఆఫీసుకార్యదర్శి.

ప్రజలను దోపిడీ చేయనందున కార్మికులపై బస్సుయజమానుల దాడి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 22

తాడేపల్లిగూడెం ట్రేడ్‌యూనియన్ ఆర్గ నైజరు యం. వి. [illegible]రెడ్డిగారు ఈక్రింది ప్రక టనచేస్తున్నారు :

ప్రభుత్వం ప్రయాణపు రేటును మైలు ఒక్కటికి 0-0-6 చొప్పున కంట్రోలు చేసి నప్పటికీ తాడేపల్లిగూడెంలో ప్రధానమైన శ్రీ మారుతి మోటారు బస్‌సర్వీసు, కృష్ణా బాలాజీ ఎక్స్‌ప్రెస్ సర్వీసుల యజమానులు [illegible]దక్షిణపై [illegible] మైలు 1కి అణామండి 0-2-0 వరకుకూడ వసూలు చేయిస్తున్నారు. ప్రయాణీకులు ఈ హెచ్చురేట్ల విషయంలో కార్మికుల్ని తరుచు అవమానాలకు గురి చేయడంకూడా జరుగుతున్నది. ప్రభుత్వాధి కారులు ఈ విషయమై కార్మికులపై కేసులు బనాయిస్తున్నారు.

బస్‌వర్కర్సు యూనియన్ ప్రయాణీకు లను దోచుకునే సాధనాలుగా కార్మికులు యజమానులకు వినియోగపడటానికి నిరాక రించింది. ఈ విషయమై భీమవరం డెప్యూటీ కలెక్టరుగారివద్ద బెజవాడ లేబరు కన్సీలియేషన్ ఆఫీసరుగారివద్దా ఫిర్యాదుచేశారు. కన్సీలియే షన్ ఆఫీసరుగారు "ఈ విధంగా బ్లాక్ మార్కెటు రేట్లు వసూలుచేయటం ప్రతిచోటా ఉంది. మద్రాసులోకూడ ఉంది. దీనినిగురించి మీరు ఆందోళన చేయనక్కర్లేదని" వాదించారు.

కాని చివరకు యజమానులు డిప్యూటీ కలెక్టరుగారివద్ద బ్లాక్‌మార్కెట్‌రేట్ల వసూలు ఆపుచేస్తామని ఒప్పుకున్నారు. ఈ ఫిర్యాదు చేసినందుకు కార్మికుల్ని ఇబ్బందిపెట్టమనిని కూడ ఒప్పుకున్నారు. కాని పై ఆఫీసర్లు గ్రామం విడచినదిమొదలు బ్లాక్‌మార్కెట్ రేట్లు ద్విగుణీకృతంగా పెచ్చుపెరిగిపోతు న్నాయి. ఈ పెచ్చురేట్లను వసూలుచేయ నిరాకరించిన యూనియన్ ముఖ్యుల్నిపనుల నుండి తొలగించుట, [illegible] షెడ్ లోనికి, ఒకచోటనుండి వేరొకచోటికి మార్చుట విపరీతంగా కొనసాగిస్తున్నారు. కండక్టర్లను దెబ్బకొట్టాలనే తలంపుతో, జిల్లా పోలీసు సూపరింటెండెంటువద్దనుండి తమ స్వంతమనుష్యులపేర లైసెన్సులు తెప్పించా లని భగీరథ యత్నాలు చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని యీ అన్యాయాలను అరికట్టేటట్లు, కార్మికు లందరూ ఆందోళన చేయాలి. తమ్ము అన్యాయంచేయ నిరాకరించిన కార్మికులకు ప్రజలు తోడ్పడాలి.

(1) బ్లాక్‌మార్కెట్ రేట్లను వసూలు చేయడం పూర్తిగా అరికట్టాలి.

(2) ఇంతవరకు పనినుండి తొలగించ బడిన కార్మికుల్ని వెంటనే పనిలో పెట్టించాలి.

(3) బస్ వర్కర్సు యూనియన్ న్యాయమైన కోర్కెలను దలపర్చాలి, అవి అమలు జరిగేలా చూడాలి.

(4) యజమానులు బస్ వర్కర్సు యూనియన్‌ను గుర్తించేలా చేయాలి.

రైస్‌మిల్లు యజమాని లొంగివచ్చాడు
కన్సీలియేషన్ ఆఫీసరు వింత తీర్పు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 22

తాడేపల్లిగూడెం శ్రీ సత్యనారాయణ రైసు మిల్లు మేనేజరు సుమారు 2½ మాసాలక్రితం 28 గురు కార్మికుల్ని జీతాలు పెట్టి అక్రమంగా మిల్లును లాకౌటు చేశాడు. (ఈ వార్త ప్రజాశక్తి పాఠకులకు విదితమే) దీనిపై కార్మిక సంఘము చేసిన విరంతర ఆందోళనవలితంగా, మిల్లుమేనేజరు చివరకు ది. 18-2-47 మండి, కార్మికులందర్నీ తిరిగి పనిలో పెట్టుకున్నాడు.

కాని బెజవాడ లేబరు కన్సీలియేషన్ ఆఫీసరు, మేనేజరు లాకౌట్ చేయవేరవిన్ని, కార్మికులు సమ్మె చేశారని వాదించి కార్మి కులకు 2½ మాసముల జీతాన్ని నష్టపర్చాడు. దీనిపై ప్రభుత్వం తగు చర్య తీసుకొని, మేనేజరుచే కార్మికులకు 2½ మాసాల జీతాన్ని ఇప్పించాలని కోరుతూ తాడేపల్లి గూడెం ఫ్యాక్టరీ లేబరు యూనియన్ కార్య దర్శి యం. వి. యస్. కవర్ధిగారు వ్రాస్తున్నారు.

బోనసింకా ఇవ్వలేదు

అమలాపురం, ఫిబ్రవరి 15

ఇప్పటికీ ధాన్యం అమ్మి 6 మాసాలైనా అమలాపురం తాలూకా [illegible] [illegible]పర్యాలలో చిన్న రైతులకు చాలామందికి ఇవ్వ వలసిన బోనసు ఇవ్వలేదు. నెలల తరబడి ఆఫీసర్లచుట్టూ తిరగలేక విసుగు చెందటమే కాకుండా అనవసరఖర్చులకులోనౌతున్నారు. పెద్ద వ్యాపారస్థులకు బోనసు ఇదివరకే ముట్ట నట్లుకూడ తెలుస్తోందని [illegible]. వీరాస్వామి నాయుడుగారు వ్రాస్తున్నారు.

రాష్ట్ర పొగాకు కార్మిక ప్రతినిధుల సమావేశం

గుంటూరులో మార్చి 2 న

గుంటూరు, ఫిబ్రవరి 26

కామ్రేడ్ వి. యల్. నారాయణ (చీరాల ఐ. యల్. టి. డి. పొగాకుకార్మికసంఘం), కామ్రేడ్ యం. ని. కృష్ణ (గుంటూరు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్)గార్లు సంయుక్త ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్ర దేశములో వున్న కొద్ది పరిశ్రమల లోను పొగాకు పరిశ్రమ అతి ముఖ్యమైనది. ఇందులో దాదాపు 60 వేలమంది కార్మికులు - ఎక్కువభాగం స్త్రీలు - అతి దారుణ పరిస్థితు లలో అలమటిస్తున్నారు. ఏనమయంలో పొగాకు [illegible] ఆరోగ్యం పోగొట్టుకుంటూ, [illegible], దారిద్ర్యాలతో గ్రస్తు లవుతున్నారు. ఏ 4, 5 నెలలు మాత్రమే సంవత్సరంలో పని వుంటుంది. నూటికి 90 మందికి రోజు కూలి అ 0-10-0 లు, అ 0-12-0 లు కంటె మించలేదు. కరువు భత్యం అంతకు ముందే లేదు. ఏ యితర సౌకర్యాలు లేవు. ఫ్యాక్టరీయాక్టు అమలు జరపడంలేదు. సెలవులనలు లేనేలేవు. వైద్య సౌకర్యాలు వచ్చినా [illegible]. చిన్నపిల్లల యజమానుల కొనిడి, దౌర్జన్యాలు, అవమానాలూ, ఈవిధంగా వేలాది కార్మికులు [illegible] బాధలకు లోనవు తున్నారు.

కాని కార్మికుల రక్త — మాంసాలు పీలుస్తున్న యజమానులు మాత్రం ఏటా వేలూ, లక్షలూ గడించుకున్నారు. ఐ. యల్. టి. సి., వి. టి. టి. మొదలైన విదేశీ గుత్త వ్యాపార సంస్థలు, కార్మికులను దోపిడీచేసి [illegible] స్వదేశీ యజమానులతో [illegible] దోపిడీకి [illegible] కార్మికుల ప్రాణాలతో [illegible] తున్నారు.

అటు రైతులుగూడా, పండినపంట సరైన కిట్టిన ధర [illegible] నష్టపోవడంవల్ల యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధార పడి [illegible] అమ్ముకుంటూ అవస్థలపాలవుతున్నారు. యజమానులు తమ దోపిడీని విరామంలేకుండా కొనసాగించ డానికి, రైతు - కూలీ స్పర్ధలు పెంచేందుకు కుటిలయత్నాలు చేస్తున్నారు.

ఈ యజమానుల దోపిడిని ఎదుర్కొని, తమ న్యాయమైన కోర్కెలు సాధించు కోవాలంటే, రాష్ట్రంలోని పొగాకు కార్మికు లంతా సంఘటితమవాలి. రాష్ట్ర వ్యాపిత వుద్యమం ఆందోళనవున్నప్పుడే యిది సాధ్యమౌతుంది. ఇందుకై 2–3–47న గుంటూరులో రాష్ట్ర పొగాకు కార్మిక ప్రతినిధుల సమావేశము జరుగుతోంది. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలనుండి, కంపెనీకి ఇద్దరు ప్రతినిధు[లు] సమావేశానికి హాజరుగావాలి. ఆయా ప్రాంతాల పరిస్థితులపై ఏ మ్రాత (?) సమగ్ర రిపోర్టులు రావాలి. ప్రతినిధుల సమావేశం ఉదయం 8 గంటల నుండి గుంటూరు కేంద్ర కార్మిక సంఘ ఆఫీసులో జరుగుతుంది. ప్రతినిధులంతా సకాలంలో హాజరు ప్రార్థన

మల్లిఖార్జునరావుగారి పోటీ ప్రసంగం

ఉన్నసంఘాన్ని స్వాధీనం చేసుకోవడం సాధ్యంకానందున

విశాఖపట్నం, ఫిబ్రవరి 22

కాల్పంది హీరాచంద్ రు (యూ యన్ [illegible] యజమానికరీలు) చెందిన హిందూస్థాన్ శిప్ యార్డు కార్మికులు, కాల [illegible] సంఘాన్ని ఏర్పరచుకొని, [illegible] నిరాహార [illegible] పోగాడు [illegible] మల్లిఖార్జునరావు [illegible] సంఘాన్ని స్వాధీనం [illegible] [illegible] కార్మికులు [illegible] వేళాడు. [illegible] కార్మికులు సాగనివ్వలేదు దీనిపై వెనుకబడ్డ కార్మికులను చేరదీసి ఒక [సంఘా]న్ని స్థాపించి, కార్మికవర్గ ఐక్య [త]ను దెబ్బతీసి [illegible] నుకొన్నారు.

ప్రెస్సులన్నీ మూసేస్తా మని రాజమండ్రి ప్రింటర్సు బెదిరింపులు!

సమ్మెచేస్తున్నవారికి సానుభూతి చూపినందుకు

ఏలూరు, ఫిబ్రవరి 26

ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు, జనిశెట్టి అప్పారావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

రాజమండ్రిలో సుబ్బరత్నం (?) ప్రెస్సులో వర్కర్సును అకస్మాత్తుగా తీసివేసినందుననూ, చింతామణి ప్రెస్సులో వర్కర్సు అడిగిన కోర్కెలు న్యాయమైనవని మొదట అంగీకరించి కూడా తరువాత నిరాకరించినందు వలననూ, ఆ రెండు ప్రెస్సులలోను సమ్మెలు జరుగుచున్నవి. తక్కిన ప్రెస్సులలోని వర్కర్సు ఈ సమ్మెలను బలపరుస్తున్నారు.

దీనిని అవకాశంగా తీసుకొని చైతన్యంతో ముందుకు వస్తున్న వర్కర్సును, యూనియన్‌ను అణగద్రొక్కాలనే ఉద్దేశముతో రాజమండ్రి ప్రింటర్సు అసోసియేషను అధ్యక్షులూ, సరస్వతీ పవర్ ప్రెస్ ప్రొప్రయిటరగు అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు సమ్మె జరుగుచున్న రెండు ప్రెస్సులలోని వర్కర్సును ఏ నిబంధనైన షరతులూ లేకుండా సంధించనియెడల అన్ని ప్రెస్సులను లాకౌట్ చేస్తామని అక్రమమయిన నోటీసు యూనియనుకు అందజేశారు. ఈ విధంగా వర్కర్సును రెచ్చగొట్టుచూ అనవసర తగాదాలకు దారి తీస్తున్నారు.

రాష్ట్రంలోని కొన్ని పట్టణాలలో వర్కర్సు చాలారోజులనుండి పొందుచున్న కోర్కెలనే రాజమండ్రి బ్రాంచి వర్కర్సు కోరు చున్నారు. ప్రెస్‌వర్కర్సు న్యాయమైన కోర్కెలను సానుభూతితో ఆలోచించక పైపెచ్చు అన్ని ప్రెస్సులలోనూ లాకౌట్ చేస్తామని బెదరించినందువలన లాభలేదు. [illegible] వర్కర్సు ఎన్నడూ లొంగరు. రెండు ప్రెస్సులలో తగాయిదా వస్తే న్యాయంగా దానిని పరిష్కారం చేసుకోకుండా అన్ని ప్రెస్సులలోని వర్కర్సునూ లాకౌట్ చేస్తామని బెదిరించడం ఎంత అన్యాయమో ఆలోచించి లేబర్ కమీషనర్ గారు జోక్యం కలిగించుకోవాలని కోరు చున్నాను.

రాజమండ్రిలోని సోదర కార్మికసంఘాలు కార్మికశ్రేయోభిలాషులూ రాజమండ్రి ప్రెస్ కార్మికులకు అండగా నిలబడాలని కోరు చున్నాను. అన్ని బ్రాంచీలలోని ప్రెస్ వర్కర్సు అందరూ రాజమండ్రి ప్రెస్ కార్మికులను బలపర్చాలని కోరుచున్నాను.

మెటల్ ప్రెస్ యజమాని బెదిరింపు

గుంటూరు, ఫిబ్రవరి 26

గుంటూరులో మెటల్ ప్రెస్‌వర్కర్సు లిమి టెడ్ కంపెనీ. (టిన్ మూన్సు ప్యాక్ టరింగు)లో 40 మంది కార్మికులు జీతాలు పెంచాలనీ, బోనసు యివ్వాలనీ, 2 నెలల నుండి ఆందోళన చేస్తున్నారు. లోగడ ఫ్యాక్టరీ కార్మికులుకూడా తమ జీతాలవిషయ మయి యజమానులకు సమ్మెనోటీసుకూడా యిచ్చారు. అప్పుడు మెటల్‌వర్కర్లుగూడా నోటీసు యిచ్చేందుకు సిద్ధపడుతుండే యజ మాని పిలిచి, ఫ్యాక్టరీ యజమానులవిధంగా కార్మికులకోర్కెలు అంగీకరించుటతో ఆదే పనిగా [illegible] చేస్తామని వాగ్దానం చేసాడు

ఫ్యాక్టరీకార్మికుల సమ్మె పరిష్కారమయి వారి కోర్కెలు నెరవేరాయి. కాని మెటల్ ప్రెస్ వర్కర్సు యజమానులు మాత్రం ఆడినమాట తప్పారు. కార్మికులు గట్టిగా అడిగితే మిల్లు మూసివేస్తానని బెదరించు తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకొని కార్మికులకు న్యాయం కలుగ జేయాలని గుంటూరు ట్రేడ్ వర్కర్సు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ డి. వెంక టేశ్వర్లుగారు వ్రాస్తున్నారు.

ప్రజాశక్తి చందా

వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

రాంపేరు బంజరు కాజేయాలని ధనికులుచేసే దుష్టప్రయత్నాలు

పరిశీలనకై అనధికార కమిటీని వేయాలి

జిల్లా వ్యవసాయకూలీసంఘ కార్యకర్తల తీర్మానాలు

గుంటూరు, ఫిబ్రవరి 20

12, 13 తేదీలలో గుంటూరులో తెనాలి, రేపల్లె, బాపట్ల, ఒంగోలు, నర్సారావుపేట, గుంటూరు తాలూకాల బాధ్యులు, జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యకర్తలు సమావేశమైనారు. వివిధ తాలూకాల్లో ఆహారసమస్య, పంటల స్థితిగతులనుగూర్చి, కూలీల ఇబ్బందులను చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వము అమలుపరచిన ఆర్డినెన్సును నిరసించారు.

బాపట్లతాలూకా మూలపాలెం వ్యవసాయ కూలీలు రాంపేరు భూమి 500 ఎకరాలు, 5, 6 సంవత్సరాలక్రితం బెనెంట్సు సొసైటీ క్రింద సంపాదించుకొన్నారు. దానిలో సాగుకు లాకీ అయిన భూమి 150 ఎకరాలు సాగు చేస్తున్నారు. 3 సంవత్సరములనుండి గత 46 వ సంవత్సరంలో స్థానిక ఉద్యోగస్థులు పై అధికార్లు ఏకమై తమ మామూళ్ళు ఇవ్వలేదని ఆదే భూమిని నిలిటరీవాళ్ళవద్ద లంచాలుతిని వారికి పర్మిషన్ సాగుచేసు కొమ్మని ఇచ్చారు. తిరిగి దీనిలోనే ఇప్పుడు 150 ఎకరాలు శాంతినికేతనం, కావూరు ఆశ్రమంలాంటి సంస్థల పేరిట, శ్రీశీతారామ శాస్త్రిలాంటి పెద్దలు ఆక్రమింపచూచుట క్షంతవ్యం కాదు. దీనప్రజ నుద్ధరించటానికి బయలు దేరిన నాటిసుందర జీవనము తినివేయ్యటం చూస్తే [illegible] కొట్టి గద్దల కియ్యటంలా వుంది. కాబట్టి మద్రాసు ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని న్యాయంగా ఆ భూమి సాగుచేసేవారికే చెందేలా చూడాలని సభలో తీర్మానించారు.

ఈ రాంపేరు స్కీముక్రింద 10 వేల యకరాల భూమి సాగుఅవుతుంది. ఇప్పుడే సాగుకు లాకీఅయిన భూములు యు 2000 లు దాదాపు వ్యవసాయకూలీలు ఆక్రమించు కొన్నారు. ఇదే భూమిని కూలీలపేరుతో, ప్లీడర్లు,భూస్వాములు, ఆక్రమించుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు ధనికులు, ఒకే రెండరును ఒకరిద్దరు ఆక్రమించితే తగా దాలు వస్తాయి, అప్పుడు ఆ భూమిని ప్రభుత్వం వేలంవేస్తుంది, మనం కొనవచ్చు నని చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే సర్వపక్షకమిటీనివేసి, విచారించి ఆయా ప్రాంతాల పేదరైతు, కూలీలకు, ఆ భూమి సంక్రమించేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రేపల్లెతాలూకా తుమ్మల బంజరు 600 ఎకరాలు సాగుచేయుటకు ప్రభుత్వం నీటి నదుపాయాలను వెంటనే కల్గించాలని కోరారు.

బెనెంట్సు కో - ఆపరేటివ్ సంఘాలు భూమిపై శాశ్వత హక్కులు పొందడానికి ఆందోళన చేయాలనీ, కనీస కూలి నిర్ణయిస్తూ ప్రభుత్వ మొక చట్టం చేయాలనీ కూడా తీర్మానించారు.

వ్యవసాయకూలీ సంఘసభ్యత్వ వట్టిక, రుసుం జిల్లా సంఘంమంది మార్చి 15 వ తేదీ లోగా రాష్ట్రసంఘానికి చేరాలని తెలియజేశారు.

స్వార్థపరులు పన్నుతున్న కుట్రగ్రహించి, ఎవరూ డబ్బు నీరవద్దు.

బంజరు సాగుపై భరింపలేని పెనాల్టీ

రాజమండ్రి, ఫిబ్రవరి 16

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులు కంతికట్ల నాగభూషంగారిలా ప్రకటిస్తున్నారు.

రాజోలుతాలూకా యిర్సుమండ గ్రామ కాపురస్థులు, నిమ్నజాతులు సుమారు 60 మెంబర్లు 1942-1943 సంవత్సరములలో 3 ఎకరముల భూమి అధికాహారోత్పత్తి స్కీములో సాగు చేశారు. దానిపై ప్రతి సంవత్సరం పెనాల్టీలు విధిస్తున్నారు. అవ్వి చెల్లించుకున్నారు. మంగిన గురయ్యనే రవిక భూస్వామి, యీ భూమి కాజేయాలని అనేక యిబ్బందులు పెడ్తూ, కరణంద్వారాచే కూడా యిది నిమ్నజాతులకు యివ్వ వీలు కాదని చెప్పించడం, భూమినుండి తొలగిస్తామని బెదిరించడం జరుగుతూవుంది. తిరిగి యీ సంవత్సరం భూమినుండి తొలగాలనియు లేకపోతే, 470-0 లు యివ్వాలని డిప్యూటి కలెక్టరు హుకుం జారీచేయడమే కాక అప్పుడే ఐప్పు హరంటు కూడా యిచ్చినట్లు తెలుస్తుంది. ఇదిచాల అన్యాయం.

ఈ విషయంలో ప్రధాన మంత్రిగారికి, రివిన్యూ మంత్రిగారికీ, జిల్లా కలెక్టరుగారికి నిమ్నజాతులు అర్జీలు పెట్టుకున్నారు. గాన ప్రభుత్వం వెంటనే కలుగజేసుకుని యీ 3 ఎకరముల భూమిపై నిమ్నజాతులకు జిరాయితీ హక్కు కలుగజేస్తూ పట్టాలిప్పించాలనియు, పెనాల్టీలను రద్దుచేస్తూ న్యాయమయిన పన్ను వసూలు చేయాలని కోరు చున్నాను.

రైతు - కూలీలపై, రౌడీల దౌర్జన్యం

గుండవరం, ఫిబ్రవరి 23

నెల్లూరుజిల్లా గండవరం గ్రామంలో కాంగ్రెసుమంత్రి కూర్మయ్యగారి ఆధ్వర్యాన 21 వ తేదీ హరిజన దేవాలయ ప్రవేశం జరుగుతుందని ప్రకటించారు. లేబరుబోర్డు కాన్ఫరెన్సుకూడ ఉంటుందనీ ప్రజలంతావచ్చి కష్టాలు చెప్పుకోమనీ కరపత్రాలు పంచారు

ఆ ప్రకారం గంగాపురం, ఇల్లాయపాలెం, తిలమంచి గ్రామాలనుండి వందలకొలది రైతులు, కూలీలు కామ్రేడ్ కాశేషా, చిదంబరం, టి. కృష్ణయ్యగార్ల నాయకత్వాన ఎర్ర జెండాలతో ఎందలకొలదిదయలు దేరివచ్చారు. 600 మందిరైతు, కూలీలతో పెద్దఊరేగింపు జరిగింది.

అంయంలోపల సభ జరిగింది. పార్ల మెంటరీ కార్యదర్శి వెన్నెలకంటి రాఘవయ్య గారు మాట్లాడుతూ "నా విరోధి జెండా పుచ్చుకొస్తే మీకు నేనేం సాయంచేస్తాను? నా స్నేహితుల జెండ ఉంటే నేను సాయం చేస్తాను. కమ్యూనిస్టులు దొంగలు. మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని అబద్ధప్రచారం చేస్తున్నారు" అన్నాడు. అప్పుడు కామ్రేడ్ చిదంబరంలేచి ప్రశ్నించబోగా ఒక పోలీసు వచ్చి "మాట్లాడకు కూర్చో. "అని కేకలు వేశాడు. సభ అయిపోయినాక ఇళ్ళకు పోయే టప్పుడు చిదంబరం టి కృష్ణయ్యగార్లను అక్కిరెడ్డి ఆదెయ్య నాయకత్వాన 4 గురు రౌడీలు చుట్టుముట్టారు. చేతిలో జెండాలు లాక్కొని రగులబెట్టారు. చిదంబరంను కొట్ట సాగిపోయారు.

ఈ దుష్కృత్యాన్ని గ్రామప్రజలంతా అసహ్యించుకున్నారు. నిన్న తిరిగి 500 మంది ప్రజలు సభచేసి రౌడీచర్యలను ఖండించారు.

రాంపేరు బంజరు ఆశపెట్టి కూలీలను చీల్చే కుట్ర

వ్యవసాయ కూలీలకు హెచ్చరిక

తెనాలితాలూకా వ్యవసాయ కూలీసంఘ అధ్యక్షులు టి. దేవదాసుగారిలా ప్రకటిస్తు న్నారు.

కూలీలలో చీలికలు తేవడానికై కొందరు స్వార్థపరులు రాంపేరు బంజరు యిప్పిస్తా మని అక్కసెట్టి ఒక్కొక్కరి యొద్ద 18 రు 2 లు చొప్పున సొమ్ము వసూలు చేస్తున్నారు. తెనాలితాలూకా కంతర్లపాలెంలో రు 300 లు వసూలుచేశారు. ఇతర పల్లెల్లోకూడ వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. గోగినేని లక్ష్మీనారాయణగారు కూలీకాంగ్రెసులో చేరిన వారికి ఈ భూముల్ని యిప్పిస్తారని పీరు ప్రచారం చేస్తున్నారు.

ఇది కూలీ ఉద్యమాన్ని చీల్చడానికి

వ్యవసాయ కూలీ వర్కర్సుకు హెచ్చరిక

తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ సంఘ ప్రధాన కార్యదర్శి గారీ దిగువ ప్రక టన చేస్తున్నారు:

ఫిబ్రవరి నెలాఖరు నాటికి వ్యవసాయ కూలీ సంఘ సభ్యత్వం చేర్పించే గడువు పూర్తి అయింది. వివిధ తాలూకాల నుండి సభ్యత్వ ఫారాలు, రుసుము మార్చి 10వ తేదీ నాటి కిజిల్లాసంఘం ఆఫీసుకు చేర్చ వలసి నదిగా కోరుతున్నాను.

ఎరుకోపాడు రైతులపై పోలీసు బెదిరింపు

ఎరుకోపాడు, ఫిబ్రవరి 22

తూర్పువంటి ఎస్టేటులోనున్న ఎరుకో పాడులో జమీందారు రైతులను భూమినుండి తొలగించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటి కెన్నో సివిల్, క్రిమినల్ కేసులు రైతుల మీద పెట్టబడినాయి. కాని కోర్టులో భూమి రైతుల స్వాధీనంలో వున్నదని [illegible]. ఇప్పుడు జమీందారు రైతులను బెదరించ డానికి పోలీసులను పురికొల్పుతున్నాడు.

ఈనెల 17 న తేదీన పోలీసు ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్, హెడ్‌కానిస్టేబుల్ మరి ముగ్గురు పోలీసు బంట్రోతులు [illegible] గూడెం వచ్చారు. తూర్పువంటి [illegible] వీరికి సన్మానవాదంతో [illegible] 18 వ తేదీ సాయంత్రం [illegible] కోటగిరి గోపాలరావును [illegible] వెంకట్రామ, వెంటవేసికొని ఎరుకోపాడు పొలాలవెంట తిరిగారు. [illegible] మాదిగగూడెంవచ్చి రైతులతో [illegible] నిన్నులపొత్తుమాని ఎస్టేటుతో [illegible] వదులుకోండి" అని యినెస్పెక్టరు [illegible] ఏమైనా కష్టాలుంటే తనతో [illegible] చాలనికూడ అన్నాడు.

19 వ తేదీ పగలు మగవాళ్ళు [illegible] వెళ్ళినసమయంలో హెడ్ కానిస్టేబులు [illegible] ఆడవాళ్ళను భూరుతిరుగూ "మీ [illegible] విని ఎస్టేటుతో తగాదాలు [illegible] 'రిటర్న్'ను తెప్పించి కొంపలు పీకేస్తాము" అని బెదిరించాడు. రంగారావు ఎక్కడున్నాడో చెప్పుమని ఆడవాళ్ళను భయపెట్టాడు.

ఆర్డినెన్సురోజుల్లో పోలీసులసాయంతో రైతులను తొలగతీసుకోవాలని జమీందారు కుట్రపన్నుతున్నాడు.

కృత్తివెన్ను ఎస్టేటులో

పెదగొల్లపాలెం, ఫిబ్రవరి 23

బందరు తాలూకా పెదగొల్లపాలెంలో షేకుదావూ అనే పేదముస్లిం 15 సెంట్ల గ్రామకంఠం స్థలంలో 20ఏండ్లనుండి కాపుర ముంటున్నాడు. ఆతనిని సంవత్సరం క్రితమే జమీందారీ పనినుండి తొలగించారు. అది వరకు 15 సంవత్సరములు ఎస్టేటుకు నౌకరీ చేశాడు.

నాలుగురోజులక్రితం ఎస్టేటు నౌకర్లు అతనియిల్లు పీకివేస్తామని దౌర్జన్యంచేశారు. చుట్టూఉన్నదడులు పీకివేశారు. అతన్ని లేవ గొట్టి స్థలం ఆక్రమించుకోడానికి ఎస్టేటువారు ప్రయత్నిస్తున్నారు.

ఏడిద మునసబు వింతధోరణి

తూ॥గో॥ జిల్లా రామచంద్రపురంతాలూకా యేడిద గ్రామమునసబువద్దకు వ్యవసాయ కూలీలు సమ్మె కట్టుకొనుటకు వెళ్ళగా మీరు కమ్యూనిస్టులనీ, సమ్మె కట్టుకొనడానికి వీలు సాధుచెప్పి యిరువదిరోజులనుండి వ్యవ సాయకూలీల సమ్మె కట్టుకొనక తిప్పిచంపు తున్నారు. సమ్మెకట్టుకొనవచ్చిన వారిని తిరుగకొట్టుచున్నటువంటి ఈ మునసబు మీద వెంటనే ప్రభుత్వం చర్యతీసికోవాలని వ్యవసాయకూలీసంఘంవారు వ్రాస్తున్నారు.

హరిజన విద్యార్థిపై సవర్ణుల దౌర్జన్యం

రావికంపాడు, ఫిబ్రవరి 18

తెనాలి తాలూకా రావికంపాడు గ్రామంలో మండి మేరిగకోటయ్య అనేహరిజన విద్యార్థి సైకిలెక్కి 14తేదీన బడికిపోతుండగా బజా రులో కొందరు తీర్పునవవర్ణ పెద్దలు సహించ లేక పోయారు. సైకిలను తన్ని ఆ హరిజన విద్యార్థిని ముల్లుకర్రతో కొట్టారు.

కార్మికోద్యమంపైన ప్రభుత్వం కొత్తదాడి

'తొళిలరసు' పత్రికను అణచుటకు రైల్వే అధికారుల, వుద్యోగుల కుట్ర

(మా విలేఖరి)

గోల్డెన్‌రాక్, ఫిబ్రవరి 26

40 వేలమంది ఎస్. ఐ. రైల్వేకార్మికుల యూనియన్ చేత నడపబడుతూన్న 'తొళిలరసు' పత్రికా కార్యాలయం మూసి వేయబడింది. ఈమధ్యనే ప్రభుత్వం పత్రికలో ప్రచురించబడిన విషయాలు కొన్నింటికి అభ్యంతరం తెలుపుతూ 3 వేల రూపాయలు 26 వ తేది లోపున ధరావత్తుగా జమకట్టాలన్నారు. ఆది పకాలంలో కట్టడానికి అవకాశాలులేక ప్రెస్ మూయవలసి వచ్చింది.

కార్మికులలో ప్రచారం చేసి ధనం వసూలుచేసేటందుకై యూనియనుకు స్థానికాధికారులు అవకాశం నిరాకరించారు. మద్రాసు రాష్ట్రం అంతటా రైల్వేలైన్ల పొడుగునా 144 సెక్షను, పోలీసు అక్టు అమలులో వున్నాయి. వర్కుషాపులలో పనిగంటల తర్వాతకూడా చందాలు వసూలుచేయకుండా రైల్వే అధికారులు నిషేధించారు. యూనియను చందాలు వసూలుచేసినందుకే చాలమందిపై కేసులు పెట్టారు.

ఈ కారణాలన్నీ చూపిస్తూ ధరావతు కట్టడానికి తేదీ గడువు పొడిగించ వలసిందని మద్రాసు ప్రభుత్వపు చీఫ్ సెక్రటరీకి తెలియజేసినా ఆయనవద్దనుండి ఇంతవరకు సమాధానంరాలేదు. ఈ విధంగా రైల్వే అధికారులు, మద్రాసు ప్రభుత్వోద్యోగులు కుట్రచేసి ఎస్. ఐ. రైల్వేకార్మికుల గొంతుపిసికి వేస్తున్నారు.

అసెంబ్లీకి ఆనందనంబియార్ వచ్చేటట్లు ఆందోళనచేయాలి

తిరుచునాపల్లి, ఫిబ్రవరి 26

ఎస్. ఐ. రైల్వే లేబర్‌యూనియన్ ఉపాధ్యక్షులు వి. ఎమ్. సుబ్రహ్మణ్యం ఈ విధంగా ప్రకటిస్తున్నారు :

"మా యూనియను కార్యదర్శి, పదిలక్షలమంది కార్మికుల తరపున మద్రాస్ అసెంబ్లీకి ఎన్నుకోబడ్డ కామ్రేడ్ కె అనంద నంబియార్‌ను మద్రాసుప్రభుత్వం ప్రజారక్షణచట్టంప్రకారం అరెస్టుచేసి, డిటైన్ చేసింది. ఆ విధంగా శాసనసభలో లక్షలాదిమంది కార్మికులకు తమ కష్టసుఖాలు చెప్పుకొనే అవకాశాన్ని లేకుండాచేశారు.

"ప్రజాతంత్ర పద్ధతులపై పనిచేయవలసిన ప్రజాప్రభుత్వం హయాములో ఈ విధమైన పని జరగడం చాలా అన్యాయం.

"ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీలో వి. వెంకటేశ్వర్లుగారి ప్రశ్నకు ప్రధాని సమాధానం ఇస్తూ కామ్రేడ్ అనందనంబియార్‌ను అసెంబ్లీ సమావేశాలకు తీసుకు వచ్చే విషయం ఆలోచిస్తున్నామన్నారు. అసెంబ్లీ సభ్యుల హక్కుల విషయమై శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత అసెంబ్లీ సభ్యు లందరిమీదా వుంది.

"కామ్రేడ్ అనందనంబియార్ కురాబోయే అసెంబ్లీ సమావేశంలో పాల్గొనగలిగేటట్లు అవకాశం ఇవ్వాలని మద్రాసు మంత్రివర్గాన్ని కోరుతూ ఆందోళన చేయవలసిందని కేరళ ప్రజలకు, కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

కాంగ్రెసువాది అరెస్టు కార్మికుల ఆందోళన

మధుర, ఫిబ్రవరి 27

మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద దేవకోటలో కె. ముత్తుస్వామి వల్లత్తరసును అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యుని అరెస్టు చేసినందుకు అసమ్మతి తెలుపుతూ మధురలోని మీనాక్షి మిల్లు కార్మికులు నేడు సమ్మె చేశారు.

సోదాలో తీసుకొన్న వస్తువులకై దావా

తెలిచ్చేరి, ఫిబ్రవరి 28

ఫిబ్రవరి 18 వ తేదీన సోదాలుచేసి పోలీసులు కామ్రేడ్ కృష్ణపిళ్ళె యింటినుండి తీసుకుపోయిన వస్తువులన్నీ తిరిగి తనకు వాపసుచెయ్యాలని శ్రీమతి తంగమ్మ (కృష్ణపిళ్ళె భార్య) వస్తుశాస్ మాజిస్ట్రేటుముందు పిటీషన్ పెట్టారు. మాజిస్ట్రేటు పోలీసులకు నోటీసుయిచ్చి, విచారణ మార్చి 8 వాటికి వాయిదా వేశారు.

వేలూరుడిటెన్యూలను పెరోల్‌పై విడుదల

మద్రాసు, ఫిబ్రవరి 25

కామ్రేడ్ బండవల్లి కృష్ణారావు (నెల్లూరు జిల్లా పార్టీకార్యదర్శి గారిని వేలూరు జైలునుండి పెరోల్‌పై విడుదలచేశారు. ఈ కామ్రేడ్ యొక్కకుమారుడు మరణించాడు. అందుచేత ఆయనను పెరోల్‌పై వదలిపెట్టారు.

కామ్రేడ్ నీలంరాజశేఖర్ (అనంతపురం) ను వెంకోజులు పెరోలుపై విడుదలచేశారు.

అడ్జుడికేటరుముందు కార్మిక సంఘాల తరపున సాక్ష్యం ఇచ్చేందుకై కామ్రేడ్ విజయకుమార్, వల్లభరావుగార్లను ఎస్కార్టుతో విశాఖపట్టణం తీసుకువెళ్ళారు.

రైతుసంఘాలపై నిషేధం పొడిగించండి

మన్నార్‌గుడిభూస్వాములకోరిక

మన్నార్గుడి, ఫిబ్రవరి 24

రైతుసంఘాల కార్యక్రమాలమీద, పూరే గింపులు, సభలమీద ఉపయోగించబడిన నిషేధాజ్ఞను మరి 2 నెలలు కాలం పొడిగించవలెనని, వరిచేల కోతలు, నూర్పుళ్ళు అయేటికిగాని పూర్తిగావని అధికారుల్ని కోరుతూ మన్నార్‌గుడి రెవిన్యూ డివిజన్ భూస్వాముల సంఘం ఫిబ్రవరి 22 న సమావేశమై తీర్మానించింది.

భూస్వాములకు రైతులు యివ్వవలసిన మక్తా మాటకి 60 పాళ్ళుగా వుండాలని అడ్జుడికేటరు చెప్పిన తీర్పునైనా అమలు జరపాలని రైతుసంఘం ఆందోళనచేస్తూండే దాని కార్యక్రమాలపై ఇదివరకే స్థానికాధికారులు నిర్బంధాలు నుపయోగించి రైతుల పంటను భూస్వాములు అపహరించేటందుకు వీలు కలిగించారు. రైతుల పంట అపహరించడానికి కాలం సరిపడలేదనీ నిషేధాజ్ఞలింకా పొడిగించమనీ వారు యిప్పుడు కోరుతున్నారు

అంబాలా కాల్పులపై విచారణ జరగాలి

పంజాబు ప్రధానికి గజ్నఫర్ ఆలిఖాన్ తంతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

కేంద్రప్రభుత్వంలో ఆరోగ్యశాఖామంత్రి గజ్నఫర్ ఆలిఖాన్ పంజాబు ప్రధాని ఖిజర్ హయత్‌ఖాన్‌కు అంబాలా పోలీసుకాల్పులపై విచారణ జరపవలసినదని కోరుతూ తంతినంపించారు.

26 వ తేదీన పంజాబ్ లీగ్‌పోరాటం 2 వ నెలలో ప్రవేశించింది. ఆగ్రోజున అంబాలాలో ఆర్డినెన్సును ధిక్కరిస్తూ ప్రజలు ...

కమ్యూనిస్టు మహాసభ

(మొదటిపేజీ తరువాయి)

తెల్లవాళ్ళ దుష్పరిపాలన

దక్షిణాఫ్రికా తరఫున డాక్టర్ దుప్లెస్సిన్ మాట్లాడుతూ ఇలా అన్నారు :

"దక్షిణాఫ్రికా ఈనాటికికూడా తెల్లవారుల దుర్మార్గమైన క్రింద పీడింపబడుతూనే ఉంది. అక్కడి వివిధజాతుల ప్రజలు స్వయం నిర్ణయాధికారం కోసం ఆందోళన సాగిస్తున్నారు.

"మా దేశాన్ని పారిశ్రామికం చేయమని ఎన్ని సంవత్సరాలనుంచో ఆందోళన చేస్తున్నాం. కాని, విదేశ పెట్టుబడిదారులు దీనిని పూర్తిగా ప్రతిఘటిస్తున్నారు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి పొందితే తమ బంగారు గనులకు, తోటలకు చవుకకూలీలకు మనుష్యులుదొరకరని వారి భయం. అంతేకాకుండా పరిశ్రమదారుల మధ్య పోటీతో కూలీల వేతనాలు పెంచవలసివస్తుందనీ, దానితో తమ లాభాలు తగ్గిపోతాయనే అంచనాతో వారు మాదేశపు పారిశ్రామిక అభివృద్ధిని అరికడుతున్నారు.

"ఆఫ్రికా దేశస్థులలో అయిదోవంతుకు మాత్రమే పరిమిత పౌరస్వత్వహక్కులున్నాయి. తమ ప్రజా ఉద్యమాలద్వారా, ట్రేడ్‌యూనియన్లద్వారా ఈ ప్రజలు తమ భవిష్యత్తునుతామేనిర్ణయించుకోగలసమర్థులని రుజువుచేసుకున్నారు. కాని, యూరోపియన్ పాలకులు వీరికేలాంటి అవకాశాలివ్వకుండా, వారికి తగిన విద్యాసౌకర్యాలయినా ఇవ్వకుండా పీడిస్తున్నారు. ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని అమలు జరుపవలసిందని మేము చేసిన ఆందోళన ఇంతవరకు ఫలించలేదు."

చైనా కమ్యూనిస్టు విజయాలు

ఒకరంగంలో 50 వేల కొమింటాంగు సైనికులు నష్టం

షాంఘై, ఫిబ్రవరి 27

మంచూరియాలో చైనాకమ్యూనిస్టుం జైత్రయాత్ర నూతన విజయాలు పొందిస్తూంది, ప్రముఖ పట్టణమైన చాంగ్‌చుంగ్ నగరానికి కమ్యూనిస్టుసేనలు 18 మైళ్ళ దూరంలోకి చేరుకున్నాయి.

షాంటంగ్‌రాష్ట్ర రాజధాని అయిన సినాన్ నగరంలో తమస్థితి చాల ప్రమాదకరంగా ఉందని కొమింటాంగు ప్రభుత్వం ఒప్పుకొంది.

షాంటంగ్ రాష్ట్రంలో మధ్యరంగంలో జనరల్ చెన్ హి కమ్యూనిస్టు సైన్యాన్ని తరిమికొట్టామని ఇటీవల ప్రకటించారు. జనరల్ చెన్ హి సేన ఎదురుతిరిగి రెండు కొమింటాంగు సేనలను హతమార్చిందనీ, 50 వేల మంది కొమింటాగు సైనికులు చనిపోయారని కమ్యూనిస్టు రాజధాని యెనాన్ రేడియో ప్రకటించింది.

దక్షిణ షాంటంగ్ రంగంలో జంగ్ - కై షేక్ 72 సైనిక దళాలను కేంద్రీకరించాడట,

సరిహద్దు రాష్ట్రంలో లీగ్ సత్యాగ్రహం

హజారా ప్రాంతాలకు వ్యాప్తి

పెషావర్, ఫిబ్రవరి 27

ఇంతవరకు పెషావరు, మర్దాన్‌లలో మాత్రమే జరుగుతూన్న ముస్లింలీగ్ సత్యాగ్రహం హజారా జిల్లాకుకూడా పాకింది. అబ్బొటాబాద్‌లో మూడు ఊరేగింపులపై పోలీసులు లాఠీఛార్జీచేశారు, 36 గురి అరెస్టు చేశారు. హరిపూర్‌లో ఒక పూరేగింపును లాఠీఛార్జి చేసి చెదరగొట్టి పోలీసులు 9 గురిని అరెస్టుచేశారు. మానెహరియన్‌లో 9 గురిని అరెస్టుచేసి పూరేగింపు చెదరగొట్టారు. మర్దాన్‌లో 11 మందిని అరెస్టు చేసి తర్వాత విడిచిపెట్టారు. పెషావరులో నేడు అరెస్టులు జరగలేదు.

బ్రహ్మాండమైన పూరేగింపు శవదీశాడు' పూరేగింపును చెదరగొట్టడానికి పేరులో పోలీసులు తుపాకులుకాల్చారు. దాని ఫలితంగా ఒకస్త్రీ, ఇద్దరు బాలురుచనిపోయారు. చనిపోయినవారిలో ఒకరు హిందువులవారు.

ఇండోచైనాపై దాడి

ఫ్రెంచి రాజ్యాంగ ప్రణాళికకే విరుద్ధం

ఫ్రాన్సుకు వీట్-నామ్ అధ్యక్షుని విజ్ఞప్తి

సైగాన్, ఫిబ్రవరి 27

ఫ్రాన్సు అధ్యక్షుడైన విన్సెంట్ అరియోల్‌కు, ఫ్రెంచి ప్రజలకు వీట్-నామ్ రిపబ్లిక్కు అధ్యక్షుడయిన డాక్టరు హో-చి-మన్ ఒక విజ్ఞప్తిని పంపారు. దానిపై రిపబ్లిక్కు అధ్యక్షుని హోదాను తెలిపేముద్ర, హో-చి-మన్ సంతకమూ ఉన్నాయి.

"అర్థంలేని ఈ రక్తపాతంపట్ల మీ అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా కోరుతున్నాను" అని హో-చి-మన్ విజ్ఞప్తి చేశారు, విజ్ఞప్తిలో ఇంకా ఇలా ఉంది :

"ఇండోచైనా, ఫ్రాన్సు సోదర ప్రజల మధ్య జరుగుతూన్న ఈ అనవసర రక్తపాతంతో ప్రజల బాధలు పెరిగిపోతున్నాయి దేశం విధ్వంస మయిపోతూంది.

"దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి ఫ్రెంచి సేనలు కృషిచేస్తున్నాయని ఫ్రెంచి అధికారులంటున్నారు. అది పచ్చి అసత్యం. ఫ్రెంచి సేనలు లేని ప్రదేశాల్లో ఏలాంటి ఘర్షణా లేదు; అంతా ప్రశాంతంగా ఉంది.

"ఇండోచైనా జాతుల ఐక్యతను, స్వాతంత్ర్యాన్నే మేం కోరుతున్నామని మరొకసారి నొక్కి చెబుతున్నాము. మా దేశంలో ఫ్రాన్సు సాంస్కృతిక, ఆర్థిక హక్కులకు ఏలాంటి భంగమూ రానివ్వమని మరొకసారి వాగ్దానం చేస్తున్నాము.

"నిరంతరం మానవజాతి [illegible] ఫ్రాన్సు కీర్తి గడించింది. [illegible] స్వాతంత్ర్యాన్ని, ఫ్రాన్సు [illegible] కోరుతూన్న ఒక దేశంపై [illegible] ఫ్రాన్సు ఉడకట్టదగునా ?

"ఒక్క మాటతో ఫ్రాన్సు [illegible] పాతాన్ని అరికట్టగలదు. [illegible] యుద్ధాన్ని కొనసాగించదానికే [illegible] యించు కున్నట్లయితే ఫ్రాన్సు [illegible] త్యాన్నంతటినీ కోల్పోక తప్పదు. [illegible] ప్రజల్లో అరని ద్వేషాగ్ని [illegible] టుంది.

"ఫ్రెంచి సేనలకు విమానాలు [illegible] ఉన్నాయి. కాని మా వద్ద [illegible] చిన్న కాకయమూ ఉన్నాయి. [illegible] రక్షణకోసం చివరివరకు పోరాడు [illegible]

"తమకు మాయనిమచ్చ [illegible] ఈ యుద్ధాన్ని కొనసాగించ [illegible] ప్రజలు ఇష్టపడరని మేమ [illegible] వారి రాజ్యాంగ ప్రణాళికకే విరుద్ధం.

"ఫ్రెంచి యూనియన్ [illegible] సేకరించంగా ఉంటూ, స్వాతంత్ర్య [illegible] అమలు జరిపింపాలని మాకోరిక.

"ఇక యుద్ధంవల్ల ఫ్రెంచిప్రభుత్వ [illegible] యాన్ని స్పష్టంగా ప్రకటించవ [illegible] కోరుతున్నాం."

ప్రజలే ఐక్యతను ఏర్పరచాలని గాంధీజీ

రామెచార్, ఫిబ్రవరి 26

గాంధీజీని ఒకరిలా ప్రశ్నించారు :

"కేంద్రంలో విభేదాలుండగా సామాన్య ప్రజలు ఐక్యత నెలా నిర్మించగలరు."

అందుకు గాంధీజీ ఇలా సమాధానమిచ్చారు :

"విభిన్న శక్తులు, ఐక్య శక్తులు ఒకేసారి పని చేస్తుంటాయని ఒక శాస్త్రీయ సిద్ధాంతం ఉన్నది. ఆ సిద్ధాంతాన్ని మనమిక్కడ అమలు పర్చింప తెలుసుకోవాలి. కేంద్రంలోని విభేదాలు మనలను ఆకర్షిస్తున్నా, అదే సమయంలో మనలోని ఐక్యత కేంద్రప్రభుత్వాన్ని ఆకర్షిస్తుంది. ఇది చక్కగా పనిచేస్తే చక్కని ప్రభుత్వం ఏర్పడుతుంది.

"కేంద్రప్రభుత్వం తప్పుచేస్తున్నదని చెప్పి, 70 లక్షల గ్రామాలు దాని కనుసరించడం అర్థంలేదు. కేంద్రప్రభుత్వం ఏదో దానవస్థ అది పడుతుంది. గ్రామస్థులు మాత్రం ఐక్యతతో మెలగాలి."

మత ప్రయోజనాలకన్నా దేశ ప్రయోజనాన్ని ఎక్కువ గమనించాలని మరొక ప్రశ్నకు గాంధీజీ సమాధానమిచ్చారు.

నిర్బంధాలు పెడితే కాంగ్రెసును వీడిపోతాం

కాంగ్రెస్ సోషలిస్టుల ధోరణి

కాన్పూర్, ఫిబ్రవరి 27

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నాయకుడు లోహియా ఇలా అ. ప్రె. విలేఖరికి తెలిపారు.

"అఖిల రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్‌లో సంఘటిత రాజకీయ పక్షాలుండ కూడదని తీర్మానించింది. ఇలాంటి నిర్బంధాలేవి పెట్టినా కాంగ్రెస్‌ను విడిచి పెట్టిపోవడమే మంచిదని వాదను. కాంగ్రెస్‌ను దృఢతరం చేయడం మంచిదే కాని, అది ప్రజాతంత్ర బద్ధంగా ఉండాలి. కొందరి చేతిలోనే అధికార మంతా కేంద్రీకృతం కారాదు."

సోషలిస్టు పార్టీ మహాసభకు వచ్చిన నాయకులు కొందరంటున్న దేమంటే కాంగ్రెస్ పేరును సోషలిస్టులు దురుపయోగం చేసుకుంటున్నారనుకుంటే తమపార్టీ పేరు నుండి 'కాంగ్రెస్' అనేపదం తీసివేస్తారట.

నిన్ననే కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ [illegible] వర్గం రాజకీయ తీర్మానంపై చర్చలు [illegible] చింది. వరకు 250మంది ప్రతినిధులు [illegible]

ఈరోజు ఉదయం కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ మహాసభ రహస్యంగా [illegible] పార్టీవిధానాన్ని గూర్చిన తీర్మానం చర్చ సాగించింది. [illegible] లోహియా అధ్యక్షత వహించారు.

సభాభవనంపై ఎర్రజెండాలేదు

సభాభవనంపై ఎర్రజెండాలేదని, కేవలం కాంగ్రెస్‌పతాకం మాత్రమే ఉందని, [illegible] కలసి ఉండటం ఆచారమని [illegible] నిధులు ప్రశ్నించారు. కార్యదర్శి [illegible] పట్వర్ధన్ దేశానికి ఒకేజెండా [illegible] దన్నారు. ప్రతినిధులు మరికొంత [illegible] ప్రశ్నించగా "ఏకీభావంగాని రెండు జెండాలు కట్టాలని నిర్ణయించడం లేదన్నారు. [illegible] మైతర్వాత చర్చించాలని అధ్యక్షులు [illegible] నిర్ణయించారు.

మధ్యాహ్నం తీర్మానాన్ని చర్చించారు. ఇంకాచర్చలు ముగియలేదు.

బ్రిటిష్ ప్రణాళికకు సంస్థానాధిపతుల మద్దతు

సంస్థాన దివానుల రాయబారాల కమిటీ వ్యవహారాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

సంస్థానాల మంత్రుల సంఘం [illegible] సమావేశమైంది. సంస్థానాల రాయబారాల కమిటీని గూర్చిన వివరాలు వీరు [illegible] చేస్తున్నారు. వారిలా నిర్ణయానికి వచ్చారట.

ఇప్పుడున్న రాజ్యాంగసభ [illegible] ప్రాతినిధ్యం కలది కాదు. సంస్థానాధిపతులు బ్రిటిష్ ప్రణాళికకే బద్ధులై [illegible] అన్ని పార్టీల ఐక్యతకై [illegible] ప్రభుత్వాన్ని నిర్మించాలని వీరు తీర్మానించుకున్నట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్‌కు తొత్తులుగా ఉంటూ, [illegible] తమ నిరంకుశ పరిపాలనను [illegible] కొనేందుకు బ్రిటిష్ ప్రణాళికను వట్టి వీరు ప్రేలాడుతున్నారు. [illegible] మందరి స్థాయి [illegible] నవుతుంది.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE